

## గోదావరికి ఇరువైపులా కరకట్టల నిర్మాణం

2లో


# నవతరం

తెలంగాణ రౌండప్

సోమవారం, డిసెంబరు 26, 2022 పేజీలు :6


# మార్మోగిన ఏసు నామం

**ఉమ్మడి మెదక్ జిల్లాలో ఆదివారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. చర్చిల్లో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. మెదక్‌లో మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, సిద్దిపేటలో మంత్రి హరీశ్‌రావు, సంగారెడ్డిలో రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.**

- ఉమ్మడి మెదక్ జిల్లాలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- వేడుకల్లో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు
- మెదక్‌లో పోలీసుల గట్టి బందోబస్తు




మెదక్ : మెదక్ పట్టణంలోని సీఎసఐ చర్చికి జిల్లా నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులు ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. వేకువజామున 4:30 నిమిషాలకు బిషప్ సాల్మన్‌రాజ్ ఆధ్వర్యంలో వేడుకలు ప్రారంభమయ్యాయి. ముం దుగా మతపెద్దలు శిలువ ఆరాధన నిర్వహించారు. చర్చికి వచ్చిన భక్తులు శిలువ వద్ద కొబ్బరికాయలు కొట్టి కొవ్వొత్తులు వెలిగించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. చర్చి లోపల ప్రత్యేకంగా అలంకరించిన చర్చి ట్రీ, చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన శాంతాక్లాజ్ బెలూన్ భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. బయట ఉన్న భక్తుల కోసం ప్రత్యేక ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేసింది. వేడుకల్లో గిరిజనశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ, సీఎం రాజకీయ కార్యదర్శి సలహదారు శేరి సుభాషరెడ్డి పాల్గొన్నారు. వీరికి ప్రెసిబిటరీ ఇన్‌చార్జి రాజు ప్రత్యేక ప్రార్ధన నిర్వహించి ఆశీర్వదించారు. సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరా, బాంబు స్క్వాడ్‌లతో ప్రత్యేక నిఘాపెట్టారు. తప్పిపోయిన పిల్లల కోసం ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. తప్పిపోయిన కొందరు పిల్లలను తమ తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. తొలి ఆరాధనలో పాల్గొన్న బిషప్ సాల్మన్ రాజ్ మాట్లాడుతూ..క్రిస్మస్ అంటే లోకరక్షకుడి ఆగమనం, ఏసు జననం చారిత్రాత్మక సత్యమన్నారు. మరణించిన ప్రతి ఒక్కరి సమాధి మూయబడి ఉంటుందని, కానీ ఏసు సమాధి నేటికీ తెరిచి ఉంటుందన్నారు. ఆయనకు మరణం లేదని తెలిపారు. తప్పిపోయిన మన జీవితాలను సన్మార్గంలో నడపడానికి ఏసు వచ్చాడని ఆయన అభిప్రాయపడ్డారు. ఉదయం 11గంటలకు నిర్వహించిన రెండో ఆరాధనలో ప్రెసిబిటరీ ఇన్‌చార్జి రాజు దైవ సందేశమిస్తూ..ఏసు ప్రేమగల దేవుడన్నారు. ప్రపంచ మానవాళి కోసం తన రక్తాన్ని దారబోసారని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఏసు చూపిన బాటలో నడవాలని కోరారు.



3లో

## టేక్మాల్‌ల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- హాజరైన స్థానిక ఎమ్మెల్యే క్రాంతి కిరణ్
- మండల క్రైస్తవ సోదరులు సోదరిమనులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే
- భక్తి శ్రద్దలతో జరుపుకున్న మండల ప్రజలు

## రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో బిజెపి, బిఆర్ఎస్

- సెక్యులర్ పదాన్ని తొలగించాలని చూస్తున్నారు
- బహుజన రాజ్యంలో మత స్వేచ్ఛ హక్కును కాపాడుతాం

డా. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు, బహుజన్ సమాజ్ పార్టీ



2లో

# రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో బిజెపి, బిఆర్ఎస్

**సెక్యులర్ పదాన్ని తొలగించాలని చూస్తున్నారు**

**బహుజన రాజ్యంలో మత స్వేచ్ఛ హక్కును కాపాడుతాం**

**డా. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్,**
**రాష్ట్ర అధ్యక్షులు, బహుజన్ సమాజ్ పార్టీ**





జోగులాంబ గద్వాల జిల్లా, నవతరం: భారత రాజ్యాంగాన్ని మార్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని మన హక్కులు కాపాడుకోవాలంటే భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనమీద ఉందని డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. 300ల రోజుల బహుజన రాజ్యాధికార యాత్రలో భాగంగా ఈ రోజు 153వ రోజు యాత్ర జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ లో సాగింది. యాత్రలో భాగంగా నేడు క్రైస్తవుల పవిత్ర దినం క్రిస్టమస్ పండగ సందర్భంగా పలు గ్రామాల్లోని చర్చిలను సందర్శించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిజెపి నాయకులు రాజ్యాంగంలోని "సెక్యులర్" అనే పదం తొలగించాలని చూస్తున్నారని, అదే జరిగితే దేశంలో మైనారిటీలు స్వేచ్ఛగా తమ మతాలను, సంస్కృతిని అనుసరించే హక్కును కోల్పోతారని పేర్కొన్నారు. అంతేకాకుండా మైనారిటీలు ఓటు హక్కు కోల్పోతారని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయంగా పత్రికా సమావేశం పెట్టి రాజ్యాంగాన్ని మార్చాలని ప్రకటించారని గుర్తుచేశారు. ఈ పార్టీలకు మైనారిటీల ఓట్లు కావాలి తప్ప వారి హక్కులు, అభివృద్ధి కాదని విమర్శించారు. మైనారిటీలకు రిజర్వేషన్లు పెంచుతామని చెప్పి, ఎందుకు పెంచడం లేదని తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బహుజన సమాజ్ పార్టీ మాత్రమే భారత రాజ్యాంగాన్ని కాపాడుతుందని, భారత రాజ్యాంగాన్ని మేనిఫెస్టోగా కలిగిన ఏకైక పార్టీ బిఎస్పి అని స్పష్టం చేశారు. అందుకే రాబోయే ఎన్నికల్లో రాజ్యాంగ వ్యతిరేక పార్టీలను ఓడించి బహుజన్ సమాజ్ పార్టీని ఆదరించాలని కోరారు. యాత్ర ఎర్రవల్లి, వేముల, షాబాద్, శాంతినగర్, జూలేకల్, ఉప్పల్, మేడికొండ, పులికల్ గ్రామాల్లో పర్యటించారు. వేముల గ్రామంలో యువకులతో క్రికెట్ ఆడారు. ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా నాయకులు కేశవరావు, మహిళా కన్వీనర్ రాములమ్మ, నియోజకవర్గ నాయకులు మహేష్, కనకం బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

పెద్దవంగర, డిసెంబర్ 25(నవతరం): మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. చిట్యాల గ్రామంలో నిర్వహించిన వేడుకలకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాస్టర్ డేవిడ్ రాజు -ప్రీతి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏసుక్రీస్తు బోధనలు, ఆయన చూపిన మార్గం అనుసరణీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్, మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల ముఖ్యమైన పండుగలను అధికారికంగా నిర్వహిస్తూ, గౌరవిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం లౌకిక స్ఫూర్తికి నిదర్శనం అన్నారు. అనంతరం క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇంచార్జి సర్పంచ్ ఈదురు లచ్చుమ్మ, నాయకులు మొగులగాని హరీష్, దేశెట్టి మహేష్, ఆవుల సత్య నారాయణ, తగురు శ్రీలత, రాపోలు సోమయ్య, తోట స్వాతి చందర్, ఈదురు అశోక్, ఈదురు కుర్ర వెంకన్న, తోట సుజాత, ఈదురు హైమా పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని వాజపేయి సేవలు మరువలేనివి

## అట్టహాసంగా వాజ పేయి జన్మదిన వేడుకలు



మేడిపల్లి,డిసెంబర్ 25( నవతరం): భారతదేశ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ పేయి గారి జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ శాఖ అధ్యక్షులు గోనె శ్రీనివాస్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. బోడుప్పల్ అంబేద్కర్ చౌరస్తాలో అటల్ బిహారీ వాజ్పేయి చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించిన అనంతరం బోడుప్పల్ లోని శ్రద్ధ అనాథాశ్రమంలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోనె శ్రీనివాస్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్ పేయి స్ఫూర్తిని ముందుతరాలకు తెలియపరచే విధంగా ప్రతి పౌరుడు ప్రయత్నించాలని వారి ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దేవరకొండ వెంకటాచారి, రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఏనుగుల లక్ష్మయ్య, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జనిగె వెంకటేష్ యాదవ్, కోశాధికారి కాటపల్లి ముత్యంరెడ్డి మాజీ ప్రధానకార్యదర్శి దాసరి మహేష్ యాదవ్, బీజేపి జిల్లా నాయకులు బజార్ కిరణ్ గౌడ్ శివకుమార్, ప్రభు, ఉంగరాల రాధిక, ఉపాధ్యక్షులు వేమునూరు మురళీధర్, కార్యదర్శి తిరుమలేష్, 20వ డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్, వర్కల శ్రీకాంత్, కలకొండ సత్యం, దుశ్యంత్, చంద్రశేఖర్, అశోక్,కిషోర్, నర్సింగ్ రావు, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వాజ్ పేయి జయంతి వేడుకలు

చర్ల, డిసెంబర్25, నవతరం: భారత మాజీ ప్రధాని , భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి 98వ జయంతి సందర్భంగా చర్ల మండల కేంద్రంలో భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు నక్కా కన్నారావు ఆధ్వర్యంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ నాయకులు ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతి కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సంతపురి సురేశ్, ప్రధాన కార్యదర్శి పుగాకు పూర్ణచందు, నల్లూరి ఉదయ్, రాచకొండ అనిల్ కుమార్, ఇర్పా అంజిబాబు, సీనియర్ నాయకులు రాజు, ఆలెం సమ్మయ్య, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.



# గోదావరికి ఇరువైపులా కరకట్టల నిర్మాణం

భద్రాచలం, డిసెంబర్ 25(నవతరం): భద్రాచలం వద్ద గోదావరి వరద ముంపు నుంచి శాశ్వత రక్షణ కల్పించేందుకు నిర్మించనున్న కరకట్టలకు ప్రాథమిక అంచనాలు సిద్ధమయ్యాయి. భద్రాచలం, బూర్గంపాడు రెండు వైపులా కలిపి 58 కిలోమీటర్లు లేదా 65 కిలోమీటర్ల పొడవున ఈ కట్టలను నిర్మించేందుకు ఇంజినీర్లు లైన్ ఎస్టిమేట్లు రూపొందించారు. ఈ ఏడాది జులైలో వచ్చిన భారీ వరదను పరిగణనలోకి తీసుకుని ప్రణాళిక ఖరారు చేశారు. నదికి వరద వచ్చినప్పుడు వాగుల ప్రవాహం స్తంభించి స్థానికంగా ముంపు పెరుగుతుండటాన్ని ప్రామాణికంగా తీసుకుంటున్నారు. 58 కిలోమీటర్ల పొడవుతో అయితే రూ. 1, 585 కోట్లు, 65 కిలోమీటర్లయితే రూ. 1, 625 కోట్లు ఖర్చు అవుతుందన్న అంచనాలు ఉన్నాయి. ఈ ఏడాది జులైలో గోదావరికి వచ్చిన వరద నది చరిత్రలోనే రెండో భారీ వరదగా నమోదైంది. 1986లో భద్రాచలం వద్ద 75. 6 అడుగులు నమోదు కాగా ఈ ఏడాది 71. 5 అడుగులు వచ్చింది. తాజా ప్రవాహం ఐదు రోజులపాటు స్థానిక ప్రాంతాలను ముంచెత్తింది. భద్రాచలం పట్టణంలో గతంలో లేని విధంగా కొత్త ప్రాంతాల్లోకి నీరు వచ్చింది. పరిసర ప్రాంతాల్లో 100 గ్రామాల వరకు ముంపు ప్రభావం కనిపించింది. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకునే రక్షణ చర్యలు చేపట్టనున్నారు. తాజాగా కరకట్టలపై సిద్ధమైన లైన్ ఎస్టిమేట్ల మేరకు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు కొద్ది రోజుల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టనున్నట్లు తెలిసింది. అనంతరం సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపకల్పనకు స్వతంత్ర సంస్థతో అధ్యయనం చేయించనున్నట్లు సమాచారం.



## ఘనంగా స్టార్ ఫిట్నెస్ స్టూడియో ప్రారంభం

### ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

మేడిపల్లి, డిసెంబర్ 25(నవతరం): బోడుప్పల్ లోని ఆకృతి టౌన్ షిప్ లో స్టార్ ఫిట్నెస్ స్టూడియో ని ప్రారంభించారు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఫిట్నెస్ స్టూడియో నిర్వాహకుడు జావీద్ మాట్లాడుతూ అందరు ఆరోగ్యాంగా ఉండాలని ఈ ఫిట్నెస్ స్టూడియో ప్రారంభించామని అందరకి అందుబాటు ధరలో వివిధ సేవలు ఉంటాయని తెలిపారు. ముఖ్య అతిథి బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ కరోనా సమయం నుండి ప్రజలు తమ వ్యక్తిగత ఆరోగ్యం పై దృష్టి పెట్టారని ఇది మంచి శుభ సూచకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీరజాదిగూడ, బోడుప్పల్ మేయర్లు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి పర్యటన సమయంలో బస్సులు నిలిపివేత



భద్రాచలం, డిసెంబర్ 25(నవతరం): రాష్ట్రపతి భద్రాచలం వచ్చిన రోజు 28న బస్సు సర్వీసులను కొంత సమయం నిలిపి వేయాలని ఆదేశాలున్నట్లు డీఎం రామారావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆరోజు ఆ సమయంలో ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా సారపాక నుంచి బస్సులు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

## అలంకారం టికెట్ ధర పెంపు



భద్రాచలం, డిసెంబర్ 25(నవతరం): భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవాలలో ఈనెల 23 నుంచి 31 వరకు స్వామి వారికి ప్రత్యేక అలంకారాలు నిర్వహిస్తున్నారు. ఈ అలంకారం నిమిత్తం దాతలు ఇంతకు ముందు రూ. 1000 చెల్లించేవారు. తాజా ఉత్తర్వుల మేరకు రూ. 1500 అమల్లోకి వచ్చింది. ఈ భక్తుల పేరిట స్వామివారి అలంకార పూజ చేసి కండువా, జాకెట్ పీసు, 400 గ్రాముల లడ్డూను ఆలయం తరుపున అందిస్తారు. దసరా ఉత్సవాలకు కూడా ఇదే నిబంధన వర్తిస్తుందని ఈవో శివాజీ వెల్లడించారు.

## అదుపుతప్పి బస్సు బోల్తా



చర్ల, డిసెంబర్ 25(నవతరం): చర్ల మండల సరిహద్దు ఆనుకొని ఉన్న చత్తీస్ ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా బంగాపాల్ వద్ద కుషువా ట్రావెల్స్ కు చెందిన బస్సు ఆదివారం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా పలువురు గాయపడ్డారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ బస్సు రాయపూర్ నుండి బీజాపూర్ వెళ్తుండగా బంగాపాల్ వద్ద ప్రమాదం చోటుచేసుకుంది.

# బీరపగడ్డలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

### కేక కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేసిన కల్పన గాయత్రి



ఉప్పల్, నవతరం, డిసెంబర్ 25: వైయస్సార్ తెలంగాణ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ మహిళా కోఆర్డినేటర్ శ్రీమతి కల్పన గాయత్రి ఆధ్వర్యంలో క్రిస్టమస్ పండుగ సందర్భంగా బీరప్ప గడ్డ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్స్ మరియు పండ్ల పంపకాలు అందజేశారు ఈ సందర్భంగా కల్పన గాయత్రి మాట్లాడుతూ వైయస్ షర్మిలమ్మ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు అన్ని చర్చిలో వైయస్సార్ తెలంగాణ పార్టీ శ్రేణులు ప్రార్థనలు జరిపి కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు అదేవిధంగా రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా మహిళలకు అండగా నిలిచి వారికి స్వయం ఉపాధి చిన్న కుటీర పరిశ్రమల్లో లబ్ధి చేకూరాలని రాబోయే రోజుల్లో వైయస్ షర్మిలమ్మ గారిని ముఖ్యమంత్రి చేసుకునే వరకు అహర్నిశలు మనమంతా కష్టపడి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మరల తిరిగి వైఎస్ఆర్ సంక్షేమ పాలన తీసుకురావాలని ప్రతి ఒక్కరిని పేరుపేరునా కోరుకున్నారు అక్కడ ఆ ప్రాంగణంగా ప్రాంగణంలో ఉన్న మరి కొంతమంది పెద్దలను కలిసి మాట్లాడుతూ పార్టీ యొక్క విధివిధానాల గురించి షర్మిలమ్మ కార్యచరణ గురించి విపులంగా తెలియజేస్తూ మీరంతా పార్టీకి మద్దతు తెలిపాలని అక్కడ పుర ప్రముఖులను ఆహ్వానించారు ఈ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ బీసీ సెల్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు తండు భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ మేము కేరళ వెళ్ళిన అక్కడ ఉన్నటువంటి క్రైస్తవ సోదరులందరూ మాకు ఎంతో సహకరిస్తారు కలిసిమెలిసి ఉంటారు సోదర భావంతో మెలుగుతారు అని తెలియజేశారు కార్యక్రమంలో లోదంగి గంగాధర్ యాదవ్ రాష్ట్ర యూత్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ మనమందరం భారతీయులం మనం మనమంతా మనుషులం సర్వ మతాలను గౌరవిస్తూ ఒకరినొకరు గౌరవింపబడాలని ప్రతి ఒక్కరూ తమ చేతనైన సహాయాన్ని ఇతరులకు చేస్తూ మంచిని పెంచుతూ ఐక్యంగా ఉండాలని భారతీయ సంప్రదాయాన్ని పెంపొందించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మహిళ నాయకురాలు నందిని గారు, నాగేంద్ర రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# బొడ్మాట్పల్లిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### పరిశుద్ధాత్ముడు ఏసుప్రభు తెరాస మండల ప్రధాన కార్యదర్శి అవినాష్



మెదక్, డిసెంబర్ 25(నవతరం ప్రతినిధి) : టేక్మాల్ మండలం బోడ్మట్పల్లి గ్రామం లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల నేపథ్యంలో స్థానిక శాసనసభ్యులు క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు క్రిస్మస్ కేక్ లను పంపిని చేశారు. అనంతరం గ్రామ చర్చిలో కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం క్రీస్తు జీవిత చరిత్ర ను తెలుపుతూ ప్రేమ సందేశాన్ని భక్తులకు తెలిపారు .ఈ కార్యక్రమం లో టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షులు ఈశ్వరప్ప, ఉపాధ్యక్షులు విట్టల్, సిహెచ్ శంకర్, గోపాల్, దేవయ్య, చర్చి పాస్టర్, తదితరులు పాల్గొన్నారు.

# టేక్మాల్‌ల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**హాజరైన స్థానిక ఎమ్మెల్యే క్రాంతి కిరణ్**

**మండల క్రైస్తవ సోదరులు సోదరిమనులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే**

**భక్తి శ్రద్ధలతో జరుపుకున్న మండల ప్రజలు**

మెదక్, డిసెంబర్ 25(నవతరం ప్రతినిధి) : క్రిస్మస్ వేడుకలను టేక్మాల్ మండలంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలో స్థానిక అందోల్ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రిస్మస్ పర్వదిన నేపథ్యంలో లో టేక్మాల్ మండలం లోని గ్రామాలలో క్రిస్మస్ కేక్ లను అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు కేక్ లను అందజేసినట్లు తెరాస మండల పార్టీ అధ్యక్షులు వీరప్ప, ప్రధాన కార్యదర్శి అవినాష్ ఈ సందర్భంగా తెలిపారు.గ్రామాల్లోని చర్చి లలో ఏసుక్రీస్తు నామాన్ని స్మరిస్తూ క్రైస్తవులకు పవిత్రమైన చర్చిలలో బైబిల్ నందు అంశాలతో ప్రార్థనలు చేసి దేవుని కృపకు పాత్రులయ్యారు. బైబిల్లోని అంశాలను ఉపన్యాసం చేయడంతో శ్రద్ధగా భక్తితో విని దేవుని కృపకు పాత్రులయ్యారు. అనంతరం చిన్న పెద్ద లేకుండా అందరు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమం లో



ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, టేక్మాల్ తెరాస పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, తెరాస టేక్మాల్ ప్రధాన కార్యదర్శి తలారి అవినాష్ కుమార్, టేక్మాల్ సర్పంచ్ నాయికోటి సుప్రజా,నాయకులు సలీం,భాస్కర్, సలవుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# పరిఢవిల్లుతున్న పచ్చదనం

### చకాచకా బృహత్ పల్లె ప్రకృతివనాలు
### 5 నుంచి 10ఎకరాల్లో చిట్టడవుల సృష్టి
### లక్ష్యం 2,725.. ఇప్పటికే 1,799 పూర్తి
### మూడు జిల్లాల్లో వందశాతం అమలు



హైదరాబాద్, డిసెంబర్ 25 : రాష్ట్రంలో బృహత్ పల్లె ప్రకృతి వనాలు చకాచకా రూపుదిద్దుకొం టున్నాయి. ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యంలో ఇప్పటికే మూడోవంతు వనాలు పూర్తయ్యాయి. మిగిలినచోట్ల పనులు వేగంగా సాగుతున్నాయి. ప్రతి గ్రామీణ మండలానికి ఒకటి చొప్పున రాష్ట్రంలో మొత్తం 2,725 బృహత్ పల్లెపకృతి వనాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, 1,799 వనాలు ఇప్పటికే సిద్ధమయ్యాయి. భూపాలపల్లి, మహబూబ్‌నగర్, ములుగు జిల్లాల్లో ఇప్పటికే బీవీపీలు వందశాతం పూర్తయ్యాయి. పచ్చదనం పెంచాలని, ప్రతి ఆవాసానికి పార్కు ఉండాలని భావించిన ముఖ్యమంత్రి కేసీఆర్.. ఆ దిశగా తొలిదశలో ప్రతి గ్రామంలో ప్రకృతివనాలను ప్రారంభించారు. అలా రాష్ట్రవ్యాప్తంగా 19,472 పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు. ఎకరానికి నాలుగు వేల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. మొత్తం 13,657 ఎకరాల్లో మొక్కలు నాటారు. వీటి కోసం దాదాపుగా రూ.250 కోట్లు ఖర్చు చేశారు. ఆ కార్యక్రమం సత్ఫలితాలను ఇవ్వడంతో.. బృహత్ పల్లెప్రకృతి వనాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. గ్రామీణ ప్రాంతాల్లోనూ పెద్ద పార్కులు ఉండాలన్న ఉద్దేశంతో సుమారు రూ.300 కోట్ల ఖర్చుతో ఈ కార్యక్రమం చేపట్టారు. ప్రతి గ్రామీణ మండలానికి ఒకటి చొప్పున వీటిని ఏర్పాటు చేస్తున్నారు. 5 నుంచి 10 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసే బృహత్ పల్లె ప్రకృతి వనాలు (బీపీవీ) చిట్టడవుల్లా కనిపించనున్నాయి. తక్కువస్థలంలో ఎక్కువ మొక్కలు నాటే మియావాకి పద్ధతిని అనుసరిస్తూ బీపీవీలను రూపొందిస్తున్నారు. ప్రతి గ్రామీణ మండలానికి ఐదు నుంచి పది ఎకరాల మధ్యలో బీపీవీల కోసం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు స్థలాలను సేకరించారు. మొత్తం 2,725 బీపీవీలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. 1,799 బీపీవీలు ఇప్పటికే పూర్తి అయ్యాయి. 2001 బీపీవీల్లో మొక్కలు నాటడం పూర్తయ్యింది. బీవీపీల కోసం సుమారు 12 వేలకు పైగా ఎకరాల స్థలాలను గుర్తించారు. భూపాలపల్లి, మహబూబ్‌నగర్, ములుగు జిల్లాలు లక్ష్యాన్ని వంద శాతం చేరాయి. ఆదిలాబాద్, కామారెడ్డి, నారాయణ్‌పేట్, నిర్మల్, పెద్దపల్లి, సిరిసిల్ల, వనపర్తి జిల్లాల్లో బీపీవీలకు అవసరమైన భూమిని గుర్తించడంలో వందకు వందశాతం లక్ష్యాన్ని చేరుకున్నారు. నాగర్‌కర్నూల్, సిద్దిపేట, జనగామ, మెదక్, నిజామాబాద్, భువనగిరి, కొత్తగూడెం, గద్వాల, కరీంనగర్, ఆసిఫాబాద్, మంచిర్యాల, వికారాబాద్ జిల్లాల్లో 90 శాతానికి పైగా స్థలాలను గుర్తించారు. పట్టణ ప్రభావం ఎక్కువగా ఉన్న మేడ్చల్, రంగారెడ్డి, హన్మకొండ జిల్లాల్లో ఎకరాల విస్తీర్ణంలో భూములు దొరకడం కష్టతరమవుతున్నది.

# ఆలయాలకు మహర్దశ

### స్వరాష్ట్రంలో పదింతలు పెరిగిన అభివృద్ధి నిధులు
### దేవాలయాలకు ఏటా రూ.800 కోట్ల వ్యయం
### ప్రధానాలయాలకు మరో రూ.1200 కోట్ల ఖర్చు
### 8 ఏండ్లలో రూ.2,200 కోట్ల మేర వెచ్చింపు



హైదరాబాద్, డిసెంబర్ 25 : తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పాటైన తర్వాత మన ఆలయాలకు మంచి రోజులు వచ్చాయి. ఉమ్మడి పాలనలో తీవ్ర నిరాదరణకు గురైన తెలంగాణలోని దేవాలయాలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చొరవతో మహర్దశ వచ్చింది. ఆలయాల అభివృద్ధి, ధూపదీప నైవేద్యం వంటి వినూత్న పథకాలతో దేవాదాయ-ధర్మాదాయ శాఖలో నవశకం ఆరంభమైంది. ప్రత్యేక రాష్ట్రం సిద్ధించేనాటికి, అంటే 2014-15 వరకు దేవాదాయశాఖ వ్యయం ఏటా సగటున రూ.215.44 కోట్లు కాగా.. 2021-22 నాటికి ఇది రూ.800 కోట్లకు పెరిగింది. యాదగిరిగుట్ట, వేములవాడకు ఖర్చు చేస్తున్న నిధులు ఇందుకు అదనం. అన్నీ కలిపి ఆలయాలపై ప్రభుత్వం చేస్తున్న వ్యయం ఏటా రూ.2,174.02 కోట్లకు చేరుకొన్నది. అంటే, 2014-15తో పోల్చుకుంటే నేడు ఆలయాలపై చేస్తున్న వ్యయం పదింతలు పెరిగింది.

### సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ

స్వతహాగా ఆధ్యాత్మికపరుడైన ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర దేవాదాయ శాఖపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఇందులోభాగంగా రాష్ట్రంలోని ప్రముఖ క్షేత్రం యాదగిరిగుట్టను రూ.1,200 కోట్లతో పునరుద్ధరణ చేశారు. వేములవాడ ఆలయాన్ని రూ.60 కోట్లతో అభివృద్ధి చేస్తున్నారు. వీటితోపాటు ధర్మపురి, కాళేశ్వరం తదితర ప్రముఖ ఆలయాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి పనులు చేపట్టారు. భక్తులకు అన్ని ఆలయాల్లో సౌకర్యాలు కల్పిస్తున్నారు. ప్రతి ఆలయంలో దీపం వెలగాలనే సంకల్పంతో ధూప దీప నైవేద్యం పథకాన్ని విస్తరించారు. కామన్ గుడ్ ఫండ్‌ను భారీగా పెంచడమే కాకుండా దాతల ద్వారా ఆలయాలకు నిధులు సమకూరే విధంగా చర్యలు తీసుకొన్నారు. భక్తులకు భగవంతుడి దర్శనం సులభంగా అయ్యేలా సేవలను ఆన్‌లైన్ ద్వారా అందిస్తున్నారు. ఆలయ భూముల పరిరక్షణలో భాగంగా అన్యాక్రాంతమైన దాదాపు 5,050 ఎకరాల భూములను స్వాధీనం చేసుకొన్నారు. అంతేకాదు, పరాధీనమైన భూములను తిరిగి రాబట్టేందుకు ప్రత్యేక డ్రైవ్‌తోపాటు వాటిని గెజిట్‌లో నమోదుచేసే ప్రక్రియను చేపట్టారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ధూప దీప నైవేద్యం పథకం కింద ఒక్కో ఆలయానికి రూ.2 వేలు, అర్చకుడికి రూ.4 వేలు ఇస్తున్నారు. అంతేకాదు, ఆలయ పూజారులు, ఉద్యోగులకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇస్తున్నారు.

## కవిత ల పోటీలో విజేతగా క్రాంతి



ములకలపల్లి,డిసెంబర్ 25(నవతరం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం తిమ్మంపేట గ్రామం. శ్రీ శ్రీ కళావేధిక వారు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఓటు-నోటు అనే అంశంపై ఇటీవల నిర్వహించిన కవితాపోటీల్లో పాల్గొని టాప్ 20 లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలానికి చెందిన ములకలపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పోతుగంటి క్రాంతి విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా ఐ ఎస్ ఓ గుర్తింపు పోయిందిన. అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవ సంస్థ శ్రీ శ్రీ కళావేధిక ద్వారా ఆదివారం ప్రశంసపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రముఖులు ఆయన్ని అభినందించారు.




**టేక్మాల్ మండల కేంద్రంలో క్రిస్మస్ పర్వదినం సందర్బంగా క్రైస్తవ సోదరులకు కేక్ కట్ చేసి తినిపిస్తున్న తెరాస పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, తెరాస పార్టీ టేక్మాల్ ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్, చింత రవి, తదితరులు ఈ చిత్రం లో ఉన్నారు.** - మెదక్ /టేక్మాల్ నవతరం ప్రతినిధి



# పగిడేరులో క్రిస్టమస్ వేడుకలు

ములకలపల్లి, డిసెంబర్ 25(నవతరం): భద్రాద్రి గూడెం జిల్లా పగిడేరు లో క్రిస్టమస్ వేడుకలో అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు,కొప్పుల రాంబాబు, కుంజ వెంకట్,చిడిపి భాను కుమార్,కోర్స భాస్కర్, పాల్గొని ,క్రిస్టియన్,సోదరి, సోదరమణులకు ,క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేసారు, మరియు మడకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో 80 మంది విశ్వాసులకు దుప్పట్లు, చీరలు,కండువాలు, పాయింట్ షర్ట్ లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తాటి సావిత్రి (కాంగ్రెస్) ,ఉప సర్పంచ్ తాటి భిక్షం,కుంజ కృష్ణ.కుమారి (ఎంపీటీసీ),పాస్టర్ యేలేటి జాన్ శీల ,సంఘ పెద్దలు,వజ్జ విసాక్, వాగబోయిన పౌల్,కోరేం నతనిల్, గాజుల జాన్,యనమల యాకూబ్, చీమల రహేళమ, భూర్గుల కమలమ్మ, కోరేం ప్రమీల(సారమ్మ), తదితరులు పాల్గొన్నారు. మరియు కొప్పుల రాంబాబు, కుంజ వెంకట్, సన్మాన కార్యక్రమం నిర్వనించారు.

# పది రూపాయలతో మొదలుపెట్టి పదివేల కోట్లు సంపాదించిండు




గొప్పవాళ్ల జీవితాల్లో అందరికీ తెలిసిన విజయాలు, కొందరికి తెలిసిన పరాజయాలే ఎక్కువ. కానీ, సాధారణ సినిమాపై డాక్యుమెంటరీలు, జీవిత చరిత్రలు పైచేయి సాధిస్తున్న వేళ.. 'ప్రహ్లాద్' ఓ ప్రయోగంలా వచ్చింది. ఇది జీవిత చరిత్రే అయినా జీవితం మొత్తాన్నీ చూపించాలన్న పిచ్చిప్రయత్నం ఎక్కడా కనిపించదు. ఎమోషన్స్‌ను పండించడానికి పనికట్టుకుని ట్రాజెడీని భూతద్దంలో చూపలేదు. ఫినొలెక్స్ వ్యవస్థాపకుడు ప్రహ్లాద్ పి. ఛాబ్రియా జీవితంలోని ఒక ఘట్టాన్ని మాత్రమే కళ్లకు కట్టేందుకు ప్రయత్నించాడు దర్శకుడు శయన్ ముఖర్జీ . ఏకంగా గుండెల్నే తడిమింది ఆ అధ్యాయం.ఫినొలెక్స్.. వేలకోట్ల విలువైన పరిశ్రమ. అంతపెద్ద వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన ప్రహ్లాద్ పి. ఛాబ్రియా కెరీర్ పది రూపాయల నోటుతో మొదలైంది. అతని వెనుక తాతలూ తండ్రులూ లేరు. అతని డీఎన్ఏలో వ్యాపార పదార్థమూ లేదు. అవిభక్త భారతంలోని.. కరాచీలో అమ్మ ఉండేది. నాన్న చిన్నప్పుడే మరణించాడు. దుర్భర దారిద్ర్యం. జేబులో పది రూపాయలు మాత్రమే ఉన్నా, మెదడులో మాత్రం లక్షల విలువైన ఆలోచనలు. ఎలాగైనా సరే.. బతకాలన్న పట్టుదల తప్పిస్తే, జీవితం పట్ల పెద్దగా ఆశలూ లేవు. ఆ లక్ష్యంతోనే.. పద్నాలుగేండ్ల వయసులో సొంతూరి నుంచి రైలులో బయల్దేరాడు ప్రహ్లాద్. ఆ ప్రయాణం ఇతివృత్తంగా తీసిన 'ప్రహ్లాద్' షార్ట్ ఫిల్మ్.. ప్రహ్లాద్ వ్యక్తిత్వాన్ని చాటి చెప్పింది.అది స్వాతంత్ర్యోద్యమ కాలం. ఆకలి నుంచి విముక్తిని కోరుతూ భారత వాణిజ్య రాజధానికి ప్రయాణ మయ్యాడు ప్రహ్లాద్. అమృత్‌సర్ జంక్షన్‌లో రైలెక్కాడు. అతని జేబులో పది రూపాయలు ఉన్నాయి. ఆ నోటే ప్రహ్లాద్ గుండె ధైర్యం. అంతలోనే పచ్చజెండా ఊగింది. రైలు కదిలింది. తోటి ప్రయాణికులు ఆయనతో ప్రేమగా మాట్లాడారు. పక్కనే కూర్చున్న మరాఠీ మహిళ మాటలు కలిపింది. ఎదురు సీట్లోని పెద్దమనిషి తన కుమార్తెను ముంబైలో డాక్టర్‌కు చూపించడానికి తీసుకువెళ్తున్నానని చెప్పాడు. ఓ నిరుద్యోగి వ్యథనూ ఓపిగ్గా విన్నాడు ప్రహ్లాద్. ఆ నిరాశావాది మాటల్ని నమ్మితే వెనుదిరగాల్సిందే. కానీ ప్రహ్లాద్ ఆ ప్రభావానికి లొంగలేదు. పది రూపాయలతో ప్రపంచాన్ని గెలవాలనే సంకల్పాన్ని వదిలిపెట్టుకోలేదు. ఎక్కడా రాజీపడలేదు.చుకుబుకుల జోలపాట మధ్య బోగీలోని ప్రయాణికులంతా నిద్రపోయారు. వారితోపాటు ప్రహ్లాద్ కూడా. అంతలోనే తెల్లవారి పోయింది. తినడానికి ఏదో ఒకటి కొనుక్కుంటున్నారు చాలామంది. ప్రహ్లాద్‌కు కూడా ఏదో ఒకటి తినాలనిపించింది. జేబులో చేయిపెడితే.. పది రూపాయలు లేవు. భయపడ్డాడు. ఏడ్చాడు. తన గోడు టికెట్ కలెక్టర్‌తో చెప్పుకొన్నాడు. చివరికి పోలీస్ స్టేషన్ దాకా వెళ్లింది వ్యవహారం. ఆ పది రూపాయలే అతని బలం. ధైర్యం. మరొకరైతే.. నోటుతోపాటు బతుకు మీద నమ్మకాన్నీ కోల్పోయే వారు. ప్రహ్లాద్ స్వభావం వేరు. ఓ సహ ప్రయాణికుడు తన డబ్బును కొట్టేశాడని ప్రహ్లాద్‌కు అర్థమైపోయింది. ఆ విషయాన్ని పోలీసులకు కూడా చెప్పాడు. 'ఏమిటి సాక్ష్యం' అడిగాడు హస్తలాఘవం ప్రదర్శించిన వ్యక్తి. 'నా పది రూపాయల నోటు నంబరెంతో చెబుతాను.చెక్ చేసుకోండి. తేడా ఉంటే.. ఆ పైసలునాకొద్దు' అంటూ పొల్లుపోకుండా చెప్పేశాడు. ఒక్క అంకె కూడా అటూ ఇటూ కాలేదు. తన నోటు తన చేతికొచ్చింది. ఆ తర్వాత, జీవనాధారం కోసం ఓ బట్టల దుకాణంలో చేరాడు. అనేక అవరోధాలను అధిగమించి.. ఫినొలెక్స్ వ్యవసాయ ఉత్పత్తుల పరిశ్రమను స్థాపించాడు. వ్యవసాయ రంగానికి తనవంతు సాయం చేశాడు. హోప్ ఫౌండేషన్ ద్వారా పేదలకు సాయం అందించాడు.సాజ్ అగర్వాల్ రాసిన ప్రహ్లాద్ పి. ఛాబ్రియా జీవిత చరిత్ర 'దేర్ ఈజ్ నో సచ్ థింగ్.. యాజ్ ఎ సెల్ఫ్ మేడ్ మ్యాన్' ఆధారంగా 'ప్రహ్లాద్' లఘు చిత్రానికి ప్రాణంపోశారు. నిర్మాణ సమయంలో శుభాంగ్ మోషన్ పిక్చర్స్‌కు ఫినొలెక్స్ కంపెనీ ఆర్థిక సహాయం అందించింది. ఈ షార్ట్ ఫిల్మ్ విడుదలైన కొద్ది నెలలకే అనేక అంతర్జాతీయ చిత్రోత్సవ వేదికలపై ప్రశంసలందుకుంది. 'లాఖోం మే ఏక్' ఫేమ్ రిత్విక్ సాహొూర్ ప్రహ్లాద్ పాత్రలో నటించాడు. అబిద్ షమీమ్, అన్నపూర్ణ సోని, చిన్మయ్ దాస్ ఇతర పాత్రల్లో నటించారు. ఈ షార్ట్ ఫిల్మ్ పరాగ్వే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, లండన్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఫెస్టివల్, మాస్కో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఎంపికై అనేక అవార్డులు గెలుచుకుంది.

# ఇంటి నిర్మాణం.. స్థలం కొనుగోలుకూ లోన్.. అన్ని అంశాలు చెక్ చేశాకే



ప్రతి ఒక్కరికి సొంతిల్లు కట్టుకోవాలని.. అలా వీలుకాకపోతే అపార్ట్‌మెంట్ ఫ్లాట్ కొనుక్కోవాలని ఉంటుంది. ఇల్లు నిర్మించుకోవాలని భావించేవారు తొలుత అందుకు అవసరమైన ప్లాట్ (స్థలం) కొనుక్కోవాలి. అలా ప్లాట్ కొనుక్కోవడానికి కూడా బ్యాంకులు, ఆర్థిక సంస్థలు రుణాలిస్తూ ఉంటాయి. ఫ్లాట్ ఉన్న స్థలం, రుణ గ్రహీత సిబిల్ స్కోర్, వార్షిక ఆదాయం, ఇప్పటికే తీసుకున్న రుణాలపై ఈఎంఐ చెల్లింపు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని బ్యాంకులు రుణాలిస్తాయి.ఇల్లు నిర్మిస్తామంటేనే ప్లాట్ లోన్ సాధారణంగా ప్లాట్ విలువలో 80 శాతం వరకు స్థలం కొనుగోలుకు లోన్ ఇస్తాయి. ఈ రుణ నిబంధనలు బ్యాంకుల వారీగా వేర్వేరుగా ఉంటాయి. కొన్ని బ్యాంకులు వీటినే హోం లోన్ కింద పరిగణిస్తే.. మరికొన్ని బ్యాంకులు తప్పనిసరిగా ఇల్లు నిర్మిస్తామంటేనే లోన్ శాంక్షన్ చేస్తుంటాయి.ప్లాట్ రుణం మంజూరుకు ఇవీ రూల్స్‌కొందరు తక్కువ వడ్డీకి వచ్చే రుణంపై ప్లాట్ కొని, కొన్నాళ్లకు లాభానికి అమ్మేసి బ్యాంకు రుణం తీర్చేస్తుంటారు. ఇలా చేయడం నిబంధనలకు వ్యతిరేకంగా. దేశంలో ప్రతి ఒక్కరికీ సొంతింటి వసతి కల్పించడానికి కేంద్రం, ఆర్బీఐ హోంలోన్ (ప్లాట్ లేదా రియాల్టీ రుణం మంజూరు చేయడానికి బ్యాంకులకు అనుమతి ఇచ్చాయి. కానీ, కొందరు స్వలాభం కోసం తక్కువ వడ్డీకి వచ్చే బ్యాంకు రుణాలను వాడుకోవడం చట్ట వ్యతిరేకం అని నిపుణులు అంటున్నారు.వీరికే ప్లాట్ రుణాలువేతన జీవులు, స్వయం ఉపాధి పొందుతున్న వారికే బ్యాంకులు.. ప్లాట్ రుణాలిస్తుంటాయి. ఇవి రిస్కుతో కూడుకున్న లోన్లు. ప్లాట్ కొన్న కొన్నాళ్ల తర్వాత బ్యాంకుకు సమాచారం ఇవ్వకుండానే నకిలీ పత్రాలను తయారీ చేసి ఆ స్థలాలు విక్రయిస్తున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అందువల్లే ప్లాట్ కం ఇంటి రుణం మంజూరు విషయంలో బ్యాంకులు చాలా అలర్ట్‌గా ఉంటాయి. అన్ని రకాలుగా ధ్రువీకరించుకున్నాకే బ్యాంకులు.. ఈ ప్లాట్ లోన్ ఇస్తాయి. భూమి టైటిల్ డీడ్, సేల్, నో అబ్జక్షన్ సర్టిఫికెట్ తదితర పత్రాలు పరిశీలిస్తాయి.అన్నీ పరిశీలించాకే ప్లాట్ రుణం గరిష్టంగా 80 శాతం రుణం ఇచ్చే బ్యాంకులు పలు అంశాలు పరిగణనలోకి తీసుకుంటాయి. రుణ గ్రహీతలు నెలవారీగా ఎంత మొత్తం ఈఎంఐ చెల్లించగల సామర్థ్యం కలిగి ఉన్నారు.. ఇప్పటివరకు ఉన్న రుణాలేంటి? క్రెడిట్ చరిత్ర, వారి వార్షికాదాయం, తదితర అంశాలనూ పరిశీలిస్తాయి. సేల్ డీడ్‌లో పేర్కొన్న ధరనే బ్యాంకులు ప్లాట్ ధరగా నిర్ణయిస్తాయి. సేల్ డీడ్‌లో పేర్కొన్న ధర కంటే మార్కెట్ ధర కొన్ని రెట్లు ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నాయి. బ్యాంకులు తమ సొంత అధీకృత సంస్థల ద్వారా కూడా ప్లాట్ విలువ ఖరారు చేస్తుంటాయి.ప్లాట్ రుణానికి హోంలోన్ వడ్డీ ప్లాట్ రుణానికి కూడా ఇంటి లోన్ వడ్డీరేట్లను వర్తింప జేస్తాయి బ్యాంకులు. ఇల్లు కట్టుకుంటారన్న నమ్మకంతోనే తక్కువ వడ్డీకే ఇండ్ల రుణాలిస్తాయి. ఇంటి నిర్మాణానికి బ్యాంకులు కొంత గడువు పెడతాయి. సకాలంలో నిర్మాణ పనులు పూర్తి చేసి, పత్రాలు సమర్పిస్తేనే తక్కువ వడ్డీరేటు అమలవుతుంది. లేదంటే సాధారణ రుణం కింద మార్చేసి వడ్డీ రేటు పెంచేయడంతోపాటు ఆ వడ్డీ రేటు రుణం తీసుకున్నప్పటి నుంచి వర్తింపజేస్తాయి.కొన్ని బ్యాంకుల్లోనే ప్లాట్ కొనుగోలు లోన్‌కొనుగోలు చేసిన ప్లాట్ మధ్యలో విక్రయించడానికి బ్యాంకులు అనుమతించవు. కొన్ని బ్యాంకులు మాత్రం ప్లాట్ కొనుగోలుకు మాత్రమే అనే రూల్ కింద రుణం ఇస్తాయి. అది రుణం మంజూరు చేసే బ్యాంకు, రుణ గ్రహీత మధ్య కుదిరిన అగ్రిమెంట్ ఆధారంగా మధ్యలో విక్రయానికి వీలవుతుంది. అలా కాకుండా సాధారణంగా ప్లాట్ కొనుగోలు చేస్తే ఇల్లు కట్టుకోవాల్సిందే.హామీగా బ్యాంకుల వద్ద సేల్ డీడ్ పత్రాలు అయినా కొందరు వ్యక్తులు.. బ్యాంకు అధికారుల కండ్లు గప్పి.. సదరు ప్లాట్లు విక్రయించేస్తున్నారు. దీన్ని అడ్డుకోవడానికి సేల్ డీడ్ పత్రాలను బ్యాంకులు తమ వద్ద హామీ (గ్యారంటీ)గా పెట్టుకుంటాయి. సేల్ డీడ్ లేకుండా సదరు స్థలం విక్రయించడానికి వీలు కాదు. అలా కాకుండా నకిలీ పత్రాలతో విక్రయిస్తే.. చట్టరీత్యా బ్యాంకులు చర్య తీసుకోవచ్చునని ఆర్థికవేత్తలు, నిపుణులు చెబుతున్నారు. కనుక ఇల్లు కట్టుకోవాలనుకుంటే మాత్రమే స్థలం కొనుగోలుకు రుణం తీసుకోవాలని చెబుతున్నారు.

# వీరసింహారెడ్డి నుంచి మా బావ మనోభావాలు సాంగ్ ప్రోమో




నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం వీరసింహారెడ్డి స్టార్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని (%+శీజూఱవ్ఞుఅస్త్ర మీుశ్రీఱవఅఱ%) దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా నుంచి మరో సాంగ్ అప్‌డేట్ అందించారు మేకర్స్. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన జై బాలయ్య మాస్ ఆంథెమ్ , సుగుణ సుందరి సాంగ్స్ బాలయ్య అభిమానులకు కావాల్సిన ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తున్నాయి. ఈ సారి పక్కా మాస్ బీట్‌తో ఫ్యాన్స్ ముందుకొచ్చాడు బాలయ్య. మా బావ మనోభావాలు దెబ్బతిన్నాయి.. అంటూ మాస్ బీట్‌తో సాగుతున్న ఈ పాటలో బాలకృష్ణ అదిరిపోయే డ్యాన్స్ తో అదరగొట్టబోతున్నట్టు ప్రోమోతో అర్థమవుతుంది. రామజోగయ్య శాస్త్రి రాసిన ఈ పాట థియేటర్లలో ప్రేక్షకులతో ఈలలు వేయించడం ఖాయమని ప్రోమో చెబుతోంది. ఫుల్ లిరికల్ వీడియో సాంగ్ రేపు మధ్యాహ్నం 3:19 గంటలకు లాంఛ్ కానుంది. వీరసింహారెడ్డి సంక్రాంతి కానుకగా జనవరి 12న గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్ డైరెక్టర్. శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. వరలక్ష్మి శరత్‌కుమార్, హనీ రోజ్, చంద్రికా రవి, పీ రవిశంకర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ధునియా విజయ్ విలన్‌గా నటిస్తున్నాడు. ధునియా విజయ్ ముసలిమడుగు ప్రతాప్ రెడ్డి పాత్రలో నటిస్తున్నాడు.

# 'ది కాశ్మీరీ ఫైల్స్' డైరెక్టర్ కొత్త సినిమా ఇదే..



ఈ ఏడాది బాలీవుడ్‌లో ఎటువంటి అంచనాలు, స్టార్ క్యాస్ట్ లేకుండా విడుదలై సంచలన విజయం అందుకున్న సినిమా 'ది కాశ్మీరీ ఫైల్స్'. చిన్న సినిమాగా విడుదలైన ఈ చిత్రం దేశవ్యాప్తంగా సంచలన విజయం సాధించి దాదపు రూ.350 కోట్ల వసూళ్లని సాధించింది. ఈ సినిమాతో దర్శకుడు వివేక్ అగ్నిహొత్రికి చాలామంచి పాపులారిటీ వచ్చింది. అంతేకాకుండా ఆయన తదుపరి సినిమా కోసం ఎంతో మంది సినీ లవర్స్ ఎంతో ఆతృతగా ఎదురు చూసేలా చేసింది. ఈ తరుణంలోనే సోషల్ మీడియా వేదికగా తన తదుపరి సినిమా టైటిల్ పేరు చెప్పమంటూ వివేక్ ఓ పోస్ట్ పెట్టాడు. అందులో.. 'ది ు వార్' అంటూ రాసుకొచ్చాడు. మధ్యలో ఖాళీని పూరించమంటూ పజిల్ వదిలాడు. తాజాగా చేసిన ట్వీట్‌లో వివేక్ ఆ సినిమా పూర్తి టైటిల్ ప్రకటించాడు. ఆయన చేసిన ట్వీట్‌లో.. 'ప్రకటన.. 'ది వ్యాక్సిన్ వార్'ని తెరకెక్కిస్తున్నాం. భారతదేశం ఓ యుద్ధంలో పోరాడి గెలిచింది. కానీ దాని గురించి మీకు తెలియదు. ఆ అద్భుతమైన నిజమైన కథతో వస్తున్నాం. ఆ యుద్ధంలో సైన్స్, ధైర్యం, గొప్ప భారతీయ విలువలతో గెలిచింది. ఇది 2023 స్వాతంత్ర్య దినోత్సవం రోజున విడుదల అవుతుంది.



# వేసవిలో వీరమల్లు సందడి

పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు'. ఇందులో పవన్ రాబిన్ హుడ్ తరహా పాత్రలో కనిపించనున్నారు. పవన్ సరసన నిధి అగర్వాల్ ఆడిపాడనుంది. మెగా సూర్య ప్రొడక్షన్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నది. క్రిష్ జాగర్లమూడి దర్శకుడు. ఈ సినిమా ప్రస్తుతం రెగ్యులర్ చిత్రీకరణలో ఉంది. పవన్ రాజకీయ పర్యటనల కారణంగా ఆలస్యమవుతూ వచ్చిన ఈ సినిమా ఇక నుంచి స్పీడు పెంచనుంది. ఈ చిత్రానికి విరామం లేకుండా సమయం కేటాయించాలని పవన్ నిర్ణయించుకున్నారు. అన్ని హంగులతో సినిమాను పూర్తి చేసి వచ్చే ఏడాది వేసవికి విడుదల చేయాలని దర్శక నిర్మాతలు భావిస్తున్నారట. దీంతో వేసవిలో బాక్సాఫీస్ వద్ద పవన్ సందడి చేయనున్నట్లు తెలుస్తున్నది. పాన్ ఇండియా మూవీగా వస్తున్న ఈ సినిమా రిలీజ్ విషయంలో త్వరలోనే ప్రకటన రానుంది.

WANTED REPORTERS
నవతరం
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ కావాలన్న
కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం
అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు : 9100357326
navataramtelugudaily@gmail.com



# పఠాన్ సెకండ్ సింగిల్ రిలీజ్..

# హీట్ పెంచుతున్న దీపికా హాట్ షో..!

బాలీవుడ్ కింగ్ కాంగ్ షారుఖ్ నుండి సినిమా వచ్చి దాదాపు నాలుగేళ్ళయింది. మధ్యలో రెండు, మూడు సినిమాల్లో గెస్ట్ రోల్స్ పోషించిన అభిమానులకు అవి ఫుల్ మీల్స్ పెట్టలేకపోయాయి. ఆయనను వెండితెరపై మళ్ళీ ఎప్పుడెప్పుడు చూస్తామా అని ఫ్యాన్స్ ఎంతో ఆత్రుతతో ఎదురు చూస్తున్నారు. సంజు తర్వాత షారుఖ్ నాలుగేళ్ళు గ్యాప్ తీసుకుని పఠాన్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమయ్యాడు. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం రిపబ్లిక్ డే సందర్భంగా రిలీజ్ కానుంది. ఇప్పటికే మేకర్స్ విడుదల చేసిన ప్రచార చిత్రాలు, టీజర్ సినిమాపై విపరీతమైన అంచనాలు క్రియేట్ చేశాయి. తాజాగా మేకర్స్ ఈసినిమాలోని సెకండ్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. ఈ సినిమాలోని సెకండ్ సింగిల్ తెలుగు వెర్షన్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. 'కుమ్మేసే' అంటూ సాగే ఈ పాట శ్రోతలను తెగ ఆట్టుకుంటుంది. దీపికా మరోసారి తన హాట్ అందాలతో యూత్‌లో హాట్ పుట్టిస్తుంది. షారుఖ్ సిగ్నేచర్ మూమెంట్స్ ఫ్యాన్స్‌ను తెగ ఆకట్టుకుంటుంది.

# మళ్లీ మరోసారి కన్యాశుల్కం




గురజాడ అప్పారావు రచించిన కన్యాశుల్కం నాటకం అజరామరం. వంద ఏళ్లు దాటినా ఇప్పటికి నవ్యనూతనంగా ఎక్కడో ఒక చోట ప్రదర్శితమవుతున్న నాటకం అది. ఇప్పటికే ఒకటి రెండు సార్లు వెండితెర మీదకు వచ్చింది కూడా. గిరీశం..మధురవాణి, కరకటశాస్త్రి..మధురవాణి ఇలా ప్రతి పాత్ర నటీనటులకు సవాల్ లాంటిది. అందుకే ఆ పాత్రలో పోషించాలని అనుకుంటూనే వుంటారు. ఇప్పుడు అదే కన్యాశుల్కం నాటకాన్ని మరోసారి సినిమాగా మార్చే ప్రయత్నం ప్రారంభమైంది. నటుడు, దర్శకుడు అవసరాల శ్రీనివాస్ ఈసారి ఈ ప్రయత్నాన్ని తలెకెత్తుకోవడమే కాకుండా గిరీశం పాత్రను పోషిస్తున్నారు. గతంలో సావిత్రం మధురవాణి పాత్రను పోషించి శభాష్ అనిపించుకుంది. ఇప్పుడు ఆ ప్రయత్నాన్ని హీరోయిన్ అంజలి చేయబోతోంది. సాయికుమార్, ఇంకా పలువురు సీనియర్ నటులు కన్యాశుల్కం పాత్రలను మరోసారి కళ్ల ముందుకు తీసుకురాబోతున్నారు.